మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# పట్టణాన్ని స్వచ్ఛందంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలి

**● మెడికల్ కళాశాలలో సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ సిబ్బందితో పట్టణ ప్రజల సమాయ సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమం మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు కార్యక్రమంలో శనివారం వనపర్తి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని స్వంచ్ఛంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ నిర్మూలించాలని, బట్ట సంచులు వాడాలని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఎస్డీఎఫ్ నిధుల నుండి రూ.52లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం సర్వే నెంబర్ 2001ఓ 40ఎకరాల్లో ప్లాంటింగ్ లో ప్లాట్లు చూసి అక్కడ నిర్మించే మెడికల్ కాలేజీ బాలుర, బాలికల హాస్టల్ నిర్మాణాలను పరిశీలించారు. పనులు సత్వరం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ రామారావును ఆదేశించారు. అలాగే మెడికల్ కళాశాల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాల సమస్యలు ఏవైన ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. మెడికల్ కాలేజీలో పాతోలజీ హెమోటలజీ, స్కిన్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తహసిల్దార్ రాజేంద్ర గౌడ్, మున్సినల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, కమీషనర్ విక్రమ్ సింహా రెడ్డి,కౌన్సిలర్లు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆర్.సునందిని, ఆర్అండ్‌బీ ఈఈ దేశీయ ఆయక్ దానయ్య,వార్డుకౌన్సిలర్ బాషనాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిదినాలు పెంచాలి

**ఉపాధిహామీ కూలీలకు రోజువారి కూలీ రూ. 180 తగ్గకుండా చూసుకోవాలి: నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష ,హాజరైన అధికారులు

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఉపాధిహామీ పనిదినాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధి హామీ, పల్లె ప్రగతి, హరిత హారం కార్యక్రమాలపై జడ్పీసీఈఓ, డిపిఓ, ఎంపిడిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో అవసరమైన పని సృష్టించాలని, ప్రతి గ్రామంలో పని కావాల నుకున్న వారందరికి పని కల్పించాలన్నారు. పని చేసిన వారం రోజుల్లో ఎఫ్‌టిఓ జనరేట్ చేసి పనిచేసిన కాలానికి ఎన్ని డబ్బులు రావాలో పే స్లీప్ చేతికి ఇవ్వాలని ఆదేశించారు.చేసిన పనికి త్వరగా కూలీ డబ్బులు చెల్లిస్తే నమ్మ కం కలిగి పనిచేయడానికి ఆసక్తి చూపిస్తారన్నారు. ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీలకు సగటున 155 నుండి 164 వరకు వస్తుందని ఇకనుండి రోజుకు రూపాయలు 180కి తగ్గకుండా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్, చెత్త పేరుకుపోయింది వాటిని శుభ్రం చేయించాల్సిందిగా ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం అయ్యేనాటికి ఎక్కడ లోతట్టు ప్రాంతంలేదా చెత్తాచెదారం లేకుండా డ్రైన్ అన్ని శుభ్రం చేయించుకో వాలని ఆదేశించారు. గ్రామాలకు సందర్శించినప్పుడు చెత్తా చెదారం కనిపిస్తే పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని పంచా యతీ సెక్రెటరీలతో మాట్లాడాలని ఎంపిడిఓలను ఆదేశించారు. వచ్చే హరితహారంలో రోడ్డుకు ఇరువైపులా నాటే మొక్కలు 1.5మీటరుకు తగ్గకుండా చూసుకోవాలని దాని కొరకు ఇప్పటి నుండే ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ఊరిపక్కన పాడుబడిన బావులు కనిపించకుండా పూడ్చేయాలని ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు మధ్యా హ్నం 2.30 గం.ల తర్వాత ఎవరు గ్రామ పంచాయతీలో కనిపించడం లేదని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీలతో ఈ విషయంలో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ జ్యోతి, డిపిఓ మురళి,ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# మహిళల్లో ఉన్న రక్తహీనత శాతాన్ని అధిగమించేలా కృషి చేయాలి

**◆అంగన్‌వాడీల్లో నాణ్యమైన గుడ్లను అందించాలి**

**◆నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**◆జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు 100 శాతం పౌష్టికాహారం అందించి రక్తహీనత లోపాన్ని అధిగమించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం పోషణ పక్షంలో భాగంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్‌లో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు, సీడీపీఓలకు నిర్వహించిన మెడిటేషన్ శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి 4వేలకు పైగా ఉన్న పిల్లలను 172 మందికి తగ్గించి రాష్ట్ర స్థాయిలోనే జిల్లాను ముందంజలో ఉంచినందుకు కలెక్టర్ అంగన్‌వాడీ కార్యకర్తలను ఈ సంద ర్భంగా అభినందించారు. అదే విధంగా జిల్లాలో మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికల్లో ఉన్న రక్తహీనత శాతాన్ని తగ్గిం చేందుకు అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, పిల్లల్లో వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు సమస్యలను అధిగమించేలా కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీల్లో నిర్వహించే కార్యక్రమాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ శాంత కుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భి ణీలు, మహిళలు,చిన్నారుల ఆరోగ్య సమస్యల పట్ల ఎప్పటి కప్పుడు అవగాహన కల్పిస్తూ కృషి చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను ఆమె అభినందించారు. చిరు ధాన్యాలతో చిన్నా రులకు సంపూర్ణ పోషక విలువలు లభ్యమవుతున్నాయని ఆమె అన్నారు. చిన్న పిల్లల్లో బరువు ఎత్తు సమస్య లేకుండా 100శాతం అధిగమించాలన్నారు.అన్ని అంశాల్లో రాష్ట్ర స్థాయిలో ముందుండాలని సూచించారు.ప్రతి ఒక్కరు చిరు ధాన్యాలను స్వీకరించి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. అదే విధంగా కిశోర బాలికల్లో ఉన్న రక్తహీనత సమస్యలను అధిగమించి సమాజంలో మంచి నడవడిక గల కిశోర బాలికలను తీర్చిది ద్దేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మి, మెడిటేషన్ తరగతుల శిక్షకులు ఆంజనేయులు, పద్మజ, పోషక అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞాన్, సకి కోఆర్డినేటర్ సునిత, సీడీపీఓలు సుజాత తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి

# నోట్ల కట్టలు కోట్లవుతాయి..!

**● ప్రజలను మోసం చేస్తున్న ముఠా అరెస్ట్ ● వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ**



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్1, ప్రభాతవార్త:** సులభమైన పద్ధతిలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో నలుగురు ముఠాగా ఏర్పడి ప్రజలను మోసం చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేసిన వివరాలను మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ మీడియాకు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే..సాధారణ రాగి చెంబుకు రసాయనాలు పూసి రేడియేషన్ పవర్ ఇస్తే బంగారంగా మారుతుందని, కొంత డబ్బును పెట్టి పూజలు చేసే రెట్టింపు డబ్బులు అయితాయని చెప్పి కొన్ని వీడియోలా ద్వారా చూయిస్తూ ప్రజలను మోసం తెరలేపారు నలుగురు ముఠా. ఫేక్ కరెన్సీతో వీడియోల్లో చూయిస్తూ అమాయకులను మోసం చేయడమే లక్ష్యంగా రూ.71లక్షల 60వేల రూపాయలను తీసుకొని పరార్ అయ్యారు. తాజాగా శనివారం మిడ్జిల్ మండల పరిధిలోని టోల్ ప్లాజా వద్ద వెహికిల్ చెక్ చేస్తుండగా వీరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా చెంచు రామయ్య, రంగస్వామి, అతని భార్య భార్గవి, కర్నూల్‌కు చెందిన విష్ణు, నంద్యాలకు చెందిన మూల శేఖర్, గడ్డం విజయ్‌కుమార్, గడ్డం దివాకర్, ప్రదీప్‌ను అరెస్ట్ ప్రధాన నిందుతులుగా ఉండగా ఇందులో ఇద్దరు భార్గవి, విష్ణు పరారీలో ఉండగా మిగిలిన అయిదుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రూ.16లక్షల 25వేలకు సంబంధించిన ఫేక్ కరెన్సీని సీజ్ చేశామన్నారు. రూ.71లక్షల 50వేలతో మహింద్రా థార్ వెహికల్, నాలుగు ఎకరాల 49సెంట్ల ల్యాండ్‌ను తీసుకున్నట్లు ఆధారాలు లబభించడంతో వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. మాయలు, మంత్రాలతో ఈజీగా డబ్బులు సంపాదించే ఆలోచనతో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

**◆ఎవరు కూడా ఒత్తిడికి గురికావద్దు: గద్వాల జిల్లా ఎస్పీ కె. సృజన**



**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్1 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 03.04.2023 నుండి 13.04. 2023 వరకు ఉదయం 9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు 10వ తరగతి పరీక్షలు జరగనున్న దృష్ట్యా జిల్లాలో 10వ తరగతి పరీక్షలు జరిగే 41 పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటుపకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ కె.సృజన తెలిపారు.41 పరీక్షా కేంద్రాల లో 7370 మంది విద్యార్థులు పదవ తం^గతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని, ఈ సందర్భంగా పరీక్షలు జరిగే రోజున భద్రతా చర్యల నిమిత్తము కొన్ని ముఖ్యమైన సూచనలు తప్పనిసరిగా అమలు చేయబడునని జిల్లా ఎస్పీ తెలిపారు. 10వ తరగతి పరీక్షలు గతంలో 11 పేపర్లుగా ఉండగా వాటిని 6పేపర్లుగా ఎస్ఎస్‌సి బోర్డుకుదించడం జరిగిందని, ఈ విషయాన్ని విద్యార్థులు గ్రహించాలని, విద్యార్థినీ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఎవరు కూడా ఒత్తిడికి గురి కావద్దని సూచించారు. పరీక్షల దృష్ట్యా ప్రజలు, విద్యార్థులు పోలీస్ వారి సూచనలు పాటించి సహకరించాలని ఎస్పీ సూచించారు. పరీక్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధించబడుతుందని ఇద్దరుఅంతకంటే ఎక్కువ మంది గుమికూడరాదన్నారు. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయబడతాయన్నారు. విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రం/హాలులోకి ప్రవేశించాలని,గేటుమూసివేసిన తర్వాత లోపలికి అనుమతించరన్నారు. విద్యార్థులకు,ఇన్విజిలేటర్స్,ఎగ్జామ్ చీఫ్‌సూపరింటెండెంట్‌కూడా పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్,స్మార్ట్ వాచెస్‌కు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛీయ సంఘటనలు జరిగినప్పుడు డయల్ 100గాని లేక సంబంధిత పోలీసులకుగాని ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## పదవ తరగతి పరీలకు పకడ్బందీగా చర్యలు

**◆నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు**



**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఈ నెల మూడవ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 38 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల చుట్టు పక్కల ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని సూచించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9.30 గం.లనుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పరీక్షలు జరుగుతాయని ఆ సమయంలో అన్ని పరీక్ష కేంద్రాలవద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అమలు చేసే నిబంధనలు విద్యార్థులు ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఉదయం 9.30 గం.ల తర్వాత పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేయడం జరుగుతుంది. కావున విద్యార్థులు 9 గం.ల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు ఆత్వవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షల సజావుగా జరిగేందుకు అందరు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# గట్లకానాపురం దేవుడి మాన్యం భూములకు రైతు బంధు, రైతు బీమా ఇప్పించండి

**● మంత్రికి గిరిజన రైతుల విజ్ఞప్తి..**

**● ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా**

**● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



హైదరాబాద్‌లో మంత్రిని కలిసి గట్టకానాపురం గిరిజన మహిళలు

**పెద్దమందడి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోరి గట్టుఖానాపురం గ్రామ శివారులోని స్కూల్ తాండా పరిధిలో గత వందల సంవత్సరాల నుండి రంగనాయ స్వామి దేవుడి మాన్యం భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులకు ప్రభుత్వం రైతు బీమా, రైతుబంధు సహాయం అందించాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని కలిసి తాండా గిరిజన రైతులు విజ్ఞప్తి చేశారు.స్కూల్ తాండా సమీపంలోని శివారు తాండాల భూములన్నీ గట్లఖానాపురం రంగనాయక స్వామి ఆలయ పరిధిలోనే ఉన్నాయని వందల సంవత్సరాల నుండి తమ వారసులు ఆ భూములను సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు బీమా దేవాదాయ భూములకు వర్తించకపోవడం వల్ల గిరిజన రైతులమైన తాము ప్రభుత్వ సహాయానికి నోచుకోవడం లేదని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే తాండాలో ఇల్లు లేని నిరుపేద గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి నిరంజన్ రెడ్డి గిరిజన రైతులకు హామీ ఇచ్చారు. మంత్రి నిరంజన్ రెడ్డి ని కలిసివారిలో ఉపసర్పంచ్ మన్యంనాయక్, నాయకులు రాజునాయక్, కృష్ణ నాయక్ తదితరులు ఉన్నారు.

## గొర్రెల పంపిణీ పథకం అమలులో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలి

**◆విసిలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



విసిలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హాజరైన కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 01 ప్రభాతవార్త :** గొర్రెల పంపిణీ పథకం అమలులో కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం సాయంత్రం విడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న సందర్భంగా మంత్రి గొర్రెల పంపిణీ పథకంపై పలు సూచనలు చేశారు. ఇప్పటికే 50 శాతం మందికి గొర్రెల పంపిణీ పూర్తయిందని, మిగతా లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారని మంత్రి తెలిపారు. 2017లో ప్రభుత్వం జారీ చేసిన జిఓ నం. 52 నిబంధనలనే అనుసరిస్తూ ఈ పథకాన్ని అమలు చేయాలని సూచించారు. ఇంకనూ ప్రభుత్వం ఏవైనా కొత్త నిబంధనలను అమలు చేయదలిస్తే, వాటికి సంబంధించిన మార్గదర్శకాలుఅందిస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల ఉండి మేలు రకానికి చెందిన గొర్రెలు కొనుగోలు చేయడానికి సమర్థులైన జిల్లా అధికారుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గొర్రెలరవాణా,వాటికి భీమా, దాణా, జియో ట్యాగింగ్ తదితర అంశాలను పశుసంవర్ధకశాఖ అధికారులు పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ పథకాన్ని ఇదివరకు అమలు చేసిన అనుభవం ఉన్నందున ప్రస్తుతం మరింత మెరుగైన రీతిలో గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి డబుల్ బెడ్‌రూం పథకంతో పాటు కంటివెలుగు,ఆరోగ్య మహిళా, జిఓనెం.లు 58, 59.76,118 అమలు, తదితర అంశాల ప్రగతిని సమీక్షిస్తూ సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం, కంటి వెలుగు శిబిరాలను విరివిగా సందర్శిస్తూ,క్షేత్రస్థాయిలో ఇవి మరింతస సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు.కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, సీఎస్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ప్రభుత్వం ఉత్తర్వుసంఖ్య 58,59 కింద దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించాయని, కటఫ్ తేది 2020 జూన్2 వరకు పొడిగించి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఉందని అన్నారు. ప్రభుత్వ ఉత్వర్వు సంఖ్య 58, 59లో తిరస్కరణకు గురైన దరఖాస్తులు మరోసారి రివ్యూ చేసుకుని నూతన నిబంధనల ప్రకారం అర్హత సాధించే వారికి సమాచారం అందించాలని తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో 560 డబుల్ బెడ్‌రూం ఇండ్లకు వచ్చిన దరఖాస్తులను వార్డు సభ్యులు నిర్వహించి వెరిఫికేషన్ పూర్తి చేస్తామని, రెండు వారాలలో లాటరీ పద్దతి ద్వారా అల్లాట్ చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో అదనపుకలెక్టర్ అపూర్వచౌహాన్,పశు సంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డా.శశికళ, సూపరింటెండెంట్ రాజు,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి

**◆జోడోయాత్రలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**



ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.15 వేల రైతుబంధు పథకం, రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం, 5 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకం అర్హులైన వారికి ఇంట్లో ఇద్దరికి వృద్ధాప్య పింఛన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఏఐసిసి కార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ప్రజలకు వివరించారు. శనివారం మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి, ధర్మవరం గ్రామాలలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా పై గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలుగా ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేర్చలేదని దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఉద్యోగాల కల్పన, రైతు రుణ మాఫీ, వంటి పథకాలు ఏ ఒక్కరికి అందించలేదని కేవలం మాటలకే పరిమితమైందని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి పాత ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుందామని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ప్రజలు రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రేషన్ కార్డులు,దళితబంధు పథకం అర్హులైన వారికి అందడం లేదని మాజీ ఎమ్మెల్యే సంతపకుమార్ దృష్టికి తీసుకుపోయారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు నాగ శిరోమణి, సులోచన, కాంగ్రెస్ నాయకులు పుటాన్‌దొడ్డి మంద జగన్నాథం,మంద సత్యం, గొల్ల వెంకటేష్, శివన్న, గోపాల్, బీమపల్లి, పరశురాం పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**వెల్దండ, ఏప్రిల్1 ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని చీఫ్ సూపరింటెండెంట్ అంజయ్య, పర్వతాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, మోడల్ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారని, జెడ్పీహెచ్ఎస్‌లో 162 మంది, మోడల్ పాఠశాలలో 230 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు, ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం12 గంటలవరకు పరీక్షలు నిర్వహిస్తున్నారని, సమయానికి విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

## మొదటి విడత మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** మొదటి విడతలో చేపట్టిన మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్‌కు సంబంధించిన అన్ని పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మన ఊరు మనబడిలో మొదటి విడతలో చేపట్టిన పనులు ఇంకా కొన్ని పూర్తిస్థాయిలో పూర్తి కాలేదని త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఈలను ఆదేశించారు. పూర్తికాని ఒక్కోపాఠశాల వారిగా సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ నరేందర్, ఏఈలు పాల్గొన్నారు.

## సమాజసేవకే నా జీవితం అంకితం

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సమాజంలో పేదల సేవకే నా జీవితం అంకితమని అప్పుడే మానవ జన్మకు సార్థకత లభిస్తుందని ప్రతి ఒక్కరు మీలో ఒకడిగా నన్ను ఆదరించాలని ఈ పదవులు ఉన్నా లేకున్నా సమాజ సేవలో ముందుంటానని, సమాజానికి సేవలందించేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని యంగ్ డైనమిక్ ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డా. గందె కార్తీక్, జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్టు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు గందె ఉమాకాంత్ నూతనంగా ఎంపికైన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ్ భట్టడ్‌నుతన నివాసంలో శాలువా, పూలబొకేతో సత్కరించారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు జనార్దన్, ఆత్మరామ్,ఎడికె, ఎస్పీబాలు ఫ్యాన్స్ ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం

**మక్తల్,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఈనెల 30న శ్రీరామనవమి సందర్భంగా ఈనాడు అథ్లెటిక్స్ కోచింగ్‌సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో విజేతలకు స్థానిక మిని ఫంక్షన్ హాల్‌లో బహుమతులు గెజిటెడ్ హెడ్‌మాస్టర్ అనిల్‌గౌడ్,ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం దత్తురావు, అక్షర పాఠశాల హెడ్‌మాస్టర్ రమేష్, పిఇటి రాకేష్ శ్రీనుల చేతులమీదుగా జరిగింది.ఈసందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకుని ముందుకు వెళ్లాలని, ఓటమి గెలుపుకు తొలిమెట్టుగా భావించి క్రీడల్లో రానించాలని అన్నారు. దత్తురావు,రమేష్ మాట్లాడుతూ మన మక్తల్లో ఉచితంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం అనేది గొప్ప విషయం ఎలాంటి అవకాశాన్ని అందరు వినియోగించుకుని క్రీడల్లో రాణించాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రాకేష్, అంబేద్కరన సంఘం కార్యకర్త శ్రీను, కోచ్‌భరత్, జాతీయ స్థాయి క్రీడాకారులు బసంత్, రాష్ట్రస్థాయి క్రీడాకారులు శ్రీకాంత్, రాఘవేంద్ర,నిచల్ 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

**కోయిల్‌కొండ,ఏప్రిల్1 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి రాంపాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలోని స్టాక్ రికార్డులను పరిశీలించారు. స్టాక్ రికార్డులను ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని లైసెన్స్‌లను రద్దు చేయడం జరుగుతుందని దుకాణం యజమానులను ఆయన హెచ్చరించారు. ధరలను పొందుపరచు పట్టికను రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఎరువుల దుకాణాలను యజమానులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారం అవార్డు అందుకున్న మాన్‌దొడ్డి పంచాయతీ



గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా జాతీయ పంచాయతీ పురస్కారం 2023ను రాష్ట్ర పురపాలక శాఖ, ఐటీశాఖల మంత్రి కె.తారకరామారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, జోగులాంబ గద్వాల జడ్పీ ఛైర్మన్ సరితా తిరుపతయ్య చేతుల మీదుగా జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలంలోని మాన్‌దొడ్డి గ్రామ పంచాయతీగాను కార్యదర్శి దస్తగిరి, గ్రామ సర్పంచ్ జి. సవారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, పంచాయతీశాఖకమిషనర్,33జిల్లాల డిపిఓలు,సీఈఓలు,డిఆర్‌డిఓలుఇతరఅధికారులు పాల్గొన్నారు.

## కొనసాగిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్ర



**మద్దూరు,ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ హాత్ సే హాత్‌లో భాగంగా మండల పరిధిలో దుప్పటిగట్టు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ, ఇంట్లో అర్హులైన ఇద్దరికి భార్యా భర్తలకు పింఛన్ మంజూరు చేస్తామని, కేవలం 500లకే వంటగ్యాస్ ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఐదు లక్షలు మంజూరు చేస్తామని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రఘుపతిరెడ్డి, ఎంపిపి విజయలక్ష్మి సంజవ్, మామినాపూర్ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, అల్లిపురం రమేష్‌రెడ్డి, మనపురం శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కొండాపురం రఘుపతిరెడ్డి, చెన్నారెడ్డి, మైపాల్‌రెడ్డి, రాములు, ఈడిగి పెద్దమైబన్న, రాజు, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో జాతీయ గ్రామ పంచాయతీ అవార్డు పొందటం అభినందనీయం : జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 01 ప్రభాతవార్త :** సుపరిపాలన విభాగంలో మక్తల్ మండలంలోని ఖానాపూర్ గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయిలో జాతీయ గ్రామ పంచాయతీ అవార్డు పొందటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని వ్యవసాయ విద్యాలయం ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర స్థాయి జాతీయ గ్రామ పంచాయతీ అవార్డు కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నుండి ఖానాపూర్ గ్రామ పంచాయతీ సుపరిపాలన సంకల్పంలో రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సంపాదించగా అవార్డు, ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో తీసుకున్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఖానాపూర్ సర్పంచ్ నర్సింలు, పంచాయతీ సెక్రెటరీ రఘుస్వామి, ఎంపిడిఓ శ్రీధర్‌లను శాలువాతో సత్కరించి అభినందించారు. వచ్చే సంవత్సరం జిల్లానుండి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిఓ, ఎంపిడిఓల సమిష్టి కృషి వల్ల ఇది సాధ్యమవుతుందని తెలియజేశారు. ఖానాపూర్ గ్రామ పంచాయతీ ఆన్‌లైన్ ద్వారా జనన,మరణ ధృవీకరణ పత్రాలు, ఇంటి నిర్మాణ పనులకు సంబంధించిన అనుమతి పత్రాల విషయంలో వందశాతం ఆన్‌లైన్ ద్వారా సేవలు పారదర్శకంగా చేపట్టినందుకు రాష్ట్రస్థాయి అవార్డును గెలుపొందినట్లు తెలిపారు. ప్రతిగ్రామ పంచాయతీ పోటీతత్వంతో పని చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతం చేయాలని సూచించారు. డిపిఓ మురళి,మక్తల్ ఎంపిడిఓ శ్రీధర్, సర్పంచ్,ఎంపిఓ పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పేద ప్రజలకు వరం..



**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం కేరళ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి సీని మనోజ్ సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన వివరాలను ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడపకు చేరేలా చూడాలని ఆయుష్మాన్ భారత్ కార్డు పేద కుటుంబాల వారికి వరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల కనీస అవసరాలను వైద్యం, విద్యపై కేంద్ర ప్రభుత్వం నిధులు అధికంగా ఖర్చు చేస్తుందని అన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజలకు పథకాలు అందజేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అల్లిపేట గుట్ట దగ్గర ఉన్న పురాతన దేవాలయం చెన్నకేశవ స్వామి గుడిని పరిశీలించి ప్రత్యేక పూజలు చేశారు. పురాతనమైన ఆలయాలను పునరుద్దరించుకోవాల్సినఅవసరం ఉందనిఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్దన్‌రెడ్డి, మండల ఇంచార్జీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు కల్పన, ఓబీసీ మోర్చ కార్యదర్శి ఆశన్న, అసెంబ్లీ కన్వీనర్‌శ్రీనివాస్‌గౌడ్, కో కన్వీనర్ ప్రవీణ్,మండల ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు,శివశంకర్, మండల ఉపాధ్యక్షులు రాంచందర్, సుంకరి ఆంజనేయులు, యువమోర్చ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, సత్యం, మహేందర్, ఈతమ్మ, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**దేవరకద్ర,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలని పాలమూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాలకృష్ణ సూచించారు.దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం పాలమూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాల కృష్ణ క్రీడా సామగ్రిని అందజేశారు.జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త,పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అశ్విని చంద్రశేఖర్ అభ్యర్థన మేరకు ఈ సామగ్రిని అయన పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గోపాలకృష్ణ ప్రసంగించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక,మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు.ఆటల ద్వార విద్యార్థుల్లో నూతన ఉత్తేజ ం లభిస్తుందన్నారు.భవిష్యత్తులో పాలమూరు లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు.లక్ష్మీపల్లి పాఠశాల ప్రగతికి అహర్నిషలు కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయుడు అశ్విని చంద్రశేఖర్‌లను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన క్రీడా సామగ్రిని అందజేశారు. పాఠశాలకు క్రీడా సామగ్రిని అందజేసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులను పాఠశాల తనపున ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ క్వెస్ట్ ఛైర్మెన్ వీఆర్‌కె.ప్రసాద్,రామకృష్ణారెడ్డి,ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు సల్వాచారి,కల్పన,విద్యాభిమానులు ఆనంద్,రాజేందర్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు రాజ్యాంగ విరుద్ధం

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పై అనర్హత రాజ్యాంగ విరుద్దమని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ అన్నారు. శనివారం తన నివాసంలో విలేకరుతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడవ ప్రజాస్వామ్యానికి తీరనిమచ్చ అని అభివర్ణించారు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని, అదాని,, ప్రదాని మోదీకి ఉన్న సంబంధాలకు సంబందించిన ఆర్థిక లావాదేవీలపై పార్లమెంట్ లో ప్రశ్నిస్తాడనే నెపంతో రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అంటే భయం చుట్టుకుంది ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు నిజాలు మాట్లాడే వారి నోరు మూయించేందుకు ఆయన ఎంతకైనా తెగించేలా ఉన్నారు.పార్లమెంట్ సభ్యుడిని అనర్హుడిగా ప్రకటించాలంటే రాష్ట్రపతి, లేదా స్పీకర్‌కు మాత్రమే అధికారి ఉంటుందని, పార్లమెంట్ కార్యదర్శికి ఎలాంటి సంబంధం ఉందని గుర్తు చేశారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటు గా మారిందని,రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది అని పేర్కొన్నారు.

## వెల్టూరు ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధులపై చర్యలు తీసుకోవాలి

- బాధితులతో కలిసి ఎస్పీకి ఫిర్యాదు చేసిన రాచాల
- 80రోజులైన కేసు నమోదు చేయట్లేదని ఎస్పీకి మొర పెట్టుకున్న బాధితులు



బాధితులతో కలిసి ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన రాచాల

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్1 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం వెల్టూరు ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా ఎస్పీ ని కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తిని బాదితులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ బాదితుడు నర్సింహులు సాగర్‌కు వెల్టూరు గ్రామ శివారులోని 736, 738 సర్వే నెంబర్‌లో 6:01ఎకరాల భూమి ఉందని,ఇందులో 1:20ఎకరాల భూమి రావాల్సి ఉందని, దీని గురించి కోర్టులో కేసు నడుస్తుందని, బాదితులకు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఇచ్చిందని, అయినప్పటికీ మోహన్ రావు, ప్రవీణ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వీరి పక్క భూమి కొనుగోలు చేసి, వీళ్ల భూములకు చొరబడి అక్రమంగా పోల్స్ పాతే ప్రయత్నం చేస్తుంటే, ఇదేమిటని ప్రశ్నించిన పాపానికి నరసింహను అతని సోదరుడు సురేష్‌లపై దౌర్జన్యం చేయడమే కాకుండా చెప్పుకోలేని బూతులు తీవ్రంగా కొట్టడమే కాకుండా హత్యాయత్నం చేశారని అన్నారు. దాడి ఘటనపై 10జనవరి 2023 న పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి, 12 జనవరి న జిల్లా ఎస్పీడి దాడికి సంబందించిన వీడియో ఫుటేజ్‌తో సహా ఫిర్యాదు చేశామని, 80రోజులు దాటిన నేటికి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఇకనైనా జిల్లా ఎస్పీ స్పందించి దాడి చేసిన మోహన్‌రావు, ప్రవీన్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెల్టూరు బాదితులకు న్యాయం చేయాలనికోరారు. స్పందించిన ఎస్పీ డీఎస్పీ తో విచారణ జరిపించి బాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులుఅంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, శేఖర్‌గౌడ్, బాలు, గ్రామస్థులు చాకలి రమేష్,సతీష్, రాజు,ప్రేమసాగర్,వెంకటేష్; అశోక్, తిరుపతయ్య, రమేష్ బాదితుల కుటుంబ సభ్యులు నరసింహ, రమేష్, మనెమ్మ, పుష్పమ్మ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి

- బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అబ్రహాం



మాట్లాడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

**అయిజ,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రతి గడపకు అందుతున్నాయని అలంపూర్ ఎమ్మెల్యే వి.అబ్రహం పేర్కొన్నారు. శనివారం అయిజ పట్టణంలోని ఎంబిఆర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అన్ని దేశంలోని పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని ఇందులో ప్రధానంగా రైతుల సంక్షేమం కొరకై ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు అద్భుతంగా ఉన్నాయని ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు కీర్తించాయన్నారు. దీన్ని తట్టుకోలేని ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అందుకని క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసేది బిఆర్ఎస్ఏ అని ఇందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో ఉండాలని సూచించారు. పార్టీ కన్నతల్లి లాంటిదని కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు ఇస్తుందని ఇందుకు ప్రతి ఒక్కరు వేచి చూడాలని సూచించారు. పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని చూసుకుంటామని భరోసా ఇచ్చారు. తాను నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేసే ఇప్పటికే నియోజకవర్గానికి అనేక సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులను తీసుకొచ్చానని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేస్తూ మరల నియోజకవర్గంలో టిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకుడు వీఎం అజయ్, మున్సిపల్ కౌన్సిలర్ సీఎం సురేష్, కౌన్సిలర్ సి. నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు మేకల నాగిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సుంగాపురం రాముడు, మాజీ ఆర్డీఎస్ ఛైర్మన్ సీతారామరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరి త్వరితగతిన పూర్తి చేయాలి

-నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



అధికారులు, రైస్ మిల్లర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** సీఎంఆర్ రైస్ ఎఫ్‌సీఐకి తరలించే అంశంపై సంబంధిత రైస్ మిల్లర్లు అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ 21-22 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్, 6,417 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్, రబీ సీజన్‌కు సంబంధించిన 41,905 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వెంటనే ఎఫ్‌సీఐకి నేరుగా అందజేయాలని కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరి తర్వితగతిన పూర్తి చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరి అంశంపై శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులు,మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22-23 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలో పెండింగ్ ఉన్న రైస్ మిల్లులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని సకాలంలో ఎఫ్‌సీఐకి రైస్ డెలివరి చేయాలని, రైస్ మిల్లర్లు అవసరమైతే సమీపంలో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యాన్ని సరఫరా చేసి మిల్లింగ్ త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీఎంఆర్ రైస్ డెలివరి చేయని పక్షంలో రానున్న ఎండకాలంలో వరి ధాన్యాన్ని మిల్లర్లకు నిలిపివేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, డీఎం సివిల్‌సప్లై బాలరాజు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, కార్యదర్శి బిల్లకంటి రవికుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, జీ.ఓ 58,59 ,76,118ల ప్రకారం పట్టాల పంపిణీ, రెగ్యులేషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తూ 2017లో ప్రారంభించిన మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో మిగిలిపోయిన యూనిట్లను ఇప్పటి 2వ విడతలో గ్రౌండింగ్ చేయనున్నట్లు తెలిపారు. 2017లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 52లోని నిబంధనలు ఈ దఫా సైతం వర్తిస్తాయన్నారు. ఆయా జిల్లాలకు ఇతర రాష్ట్రాల మార్కెట్ నుంచి ఏ జిల్లాకు ఏ మార్కెట్ నుంచి తీసుకొని రావాలనేది ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గొర్రెల పంపిణీలో పారదర్శకత ఉండేందుకు జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని కలెక్టర్లను సూచించారు. కార్యక్రమంలో జిల్లా నుంచి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ మనుచౌదరి, మోతిలాల్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, ఆర్డీఓలు నాగలక్ష్మి, రాజేష్‌కుమార్, హన్మనాయక్, వైద్యులు తదితరులు ఉన్నారు.

## పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు : డీఈఓ



పరీక్ష కేంద్రంలో నెంబరింగ్ వేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు డీఈఓ యం.గోవింద రాజులు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. 10వ తరగతి పరీక్షలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గీతాంజలి పాఠశాలల్లో చేసిన పరీక్షా కేంద్రాలను శనివారం పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావుతో కలిసి డీఈఓ గోవిందరాజులు తనిఖీ చేశారు. జిల్లాలో10వ తరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలో 10572 మంది పరీక్షలు రాస్తున్నారని, 5180 మంది అబ్బాయిలు, 5392 అమ్మాయిలు ఉన్నారని, వారి కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 61 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీఈఓ తెలిపారు. విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈఓ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యుయల్ డెస్కులను అందుబాటులో ఉంచామని తెలిపారు. వేసవి దృష్ట్యా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రతి పరీక్ష కేంద్రంలో ఎఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందం, అవసరమైన మందులతో సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ప్రశ్న పత్రాల తరలింపులో అవసరమైన మేర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని డీఈఓ అన్నారు. విద్యార్థులందరు పరీక్ష సమయాన్ని కంటే అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడుపుతున్నట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షల కోసం జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, సమస్యలు, సందేహాలు ఉంటే కంట్రోల్ రూం సెల్ నెంబరు 9885017701కు ఫోన్ చేసి తెలుపాలని డీఈఓ సూచించారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ



**గండీడ్,ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కొండాపూర్ గ్రామ పంచాయతీలో నూతన గ్రామ పంచాయతీ భవనం భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండాపురం శ్రీనివాసులు మాట్లాడుతూ మా గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు తెలంగాణ ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు మంజూరు చేసి గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు, స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామంలో ప్రజల సహకారంతో ఎంతటి అభివృద్ధి అయినా సాధించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి రాబర్ట్, పంచాయతీ సెక్రెటరీ రాధమ్మ, గ్రామ వార్డు మెంబర్ చెన్నారం దస్తయ్య, కుల్కచర్ల ఆంజనేయులు, గ్రామ పంచాయతీ కో ఆప్షన్ మెంబర్ ఆర్. గోపాల్, కె.మైబు, ఆంజనేయులు, చెన్నార చెన్నయ్య, కారోబార్ ఆంజనేయులు, గోపాల్, ఆంజనేయులు, నర్సింలు, సాయన్న, కేశవులు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో వీక్లీ పరేడ్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆర్ఐ అడ్మిన్ డేవిడ్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. అలాగే జిల్లా పోలీస్ స్టేషన్‌లోని పోలీస్ అధికారులు, సిబ్బంది సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఐ డేవిడ్ మాట్లాడుతూ ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణకు శాంతి భద్రతలు పరిరక్షించడం పోలీసుల ప్రధాన కర్తవ్యమని అన్నారు.వాటిని సమర్థవంతంగానిర్వహించడానికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరుగుతుందని, పరేడ్‌వల్ల మంచి క్రమశిక్షణ, సమయపాలన, యూనిఫామ్ టర్న్ అవుట్, ప్రతిరోజు నిర్వర్తించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని విధులు నిర్వర్తించే సమయంలో తలెత్తే సమస్యల గురించి తెలుసుకోవడం, తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ఆయుధాలు ఉపయోగించే విధానం వాటి మెకానిజం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆర్ఐ తెలిపారు. అలాగే సిబ్బంది సమస్యల గురించి తెలుసుకుని ఎస్పీ ద్వారావాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంల ఆర్ఐ కృష్ణయ్య, ఎస్సైలు,శ్రీనివాస్‌రావు, శ్రీనయ్య, ఆర్ఎస్సైలు ఇందిర, శివశంకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

**నవాబ్‌పేట,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** మండలంలోని అమ్మాపూర్ గ్రామంలోని మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా సంఘం కార్యాలయంలోజిల్లా సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మానెమోని సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చిన అధ్యక్షుడు పండగ గోపాల్,ఉపాధ్యక్షులు పురుగులనర్సింలు,కార్యదర్శి మంచాల జంగయ్యలను శాలువాలతో సన్మానించి సీట్లు ఇవ్వనున్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ డైరెక్టర్ ఎస్. రామచంద్రయ్య, బి. సుమన్,టి.సత్యం పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

**పెబ్బేరు,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల కేంద్రంలో శ్రీరామనంద తీర్థ గ్రామీణ సంస్థ ద్వారా మహిళలకు ఉచిత టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు దేవేంద్రమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సంఘ భవనంలో మూడు నెలల పాటు మహిళలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సర్టిఫికేట్ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉపయోగపడుతుందని, కావున మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు ప్రస్తుతం కొత్త బ్యాచ్ ప్రారంభ మవుతుందని మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు రక్త నమూన పరీక్షల సేకరణ

**పెబ్బేరు,ఏప్రిల్1 ప్రభాతవార్త:** జాతీయ ఫైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా ఫైలేరియా వ్యాధి తీవ్రతను గుర్తించే ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేలో భాగంగా శనివారం కంచిరావుపల్లి గ్రామ పరిధిలోని మండల పరిషత్ పాఠశాల 1, 2వ తరగతుల విద్యార్థులకు రక్త పరీక్షలకు రక్త నమూనాలు సేకరించడం జరిగింది. ఈ సర్వే వలన సమాజంలో ఫైలేరియా వ్యాధి ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే వీలు ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట సుబ్బమ్మ, హెల్త్‌అసిస్టెంట్ తిరుపతయ్య, పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వైద్య విద్యార్థుల మరణంపై సమగ్ర విచారణ జరపాలి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** నిజామాబాద్ వైద్య కళాశాలలో నెల రోజుల్లో ఇద్దరు వైద్య విద్యార్థుల అనుహ్య మరణం పై సమగ్ర విచారణ జరిపి బాద్యులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గోకం వంశీ డిమాండ్ చేశారు. శనివారం సీపిఐ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 25న ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థి హర్ష, మార్చి 31న సెకండ్ ఇయర్ విద్యార్థి సనత్ (21) మరణించడం యాదృచ్ఛికంగా భావించలేమనిఅన్నారు. ఏదోజరుగుతుందని అన్నారు. సనత్ తల్లిదండ్రులు తమ బిడ్డ పిరికావాడని, మరణంపై అను మానం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఈ పరిస్థితి కొనసాగితే ఆ కళాశా లలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన ఏ స్థాయిలో ఉంటుందో ఊహకందనిదని అన్నారు. తమ పిల్లలను కళాశాలలో భద్రత ఉంటుం దని నమ్మకంపోతుందని అన్నారు.ప్రభుత్వం తక్షణం విచారణ ప్రారంభించాలని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి విజయ్, నాయకులు భాను ప్రకాష్, భాను సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్1 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండలంలోని ఎదిరపల్లి గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.50 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నిర్మాణ పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మన్యంకొండలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌పూజలు

**దేవరకద్ర,ఏప్రిల్ 01 ప్రభాతవార్త :** మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం జిల్లాగ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా ఆయన దేవస్థానానికి వచ్చి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన సందర్భంగా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌కు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనపై పురోహితులు అక్షింతలు వేసి ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, ఆలయ సిబ్బంది, ఆయా గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**కోయిల్‌కొండ,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** మండలంలోని వింజమూరు గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కావలి కృష్ణయ్య, బాబుజీ, సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా. వెంకటేశ్వర్‌రావు, మండల ఇంఛార్జి దెబ్బడి కేశవులు, అధికార యంత్రాంగాన్ని డిమాండ్‌చేశారు. శనివారం వారు వింజమూరు గ్రామాన్ని సందర్శించి జరిగిన విషయం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావాలనే కొంత మంది అగ్రవర్ణాల వారు ఈ పనికి పూనుకోవడం జరిగిందనివారు ఆరోపించారు. ఈనెల 14న ఆవిష్కరించబోయే అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టి అవమానపరిచిన వ్యక్తులను రేపటిలోపు అరెస్టు చేయకపోతే స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో వందలాది మంది దళిత నేతలతో, ప్రజలతో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.దేశంలో సమానత్వం చూయించిన అంబేద్కర్‌ను అవమానపరచడం చాలా బాధకరమన్నారు.ఇదేస్థానంలోనూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు డా. కృష్ణయ్య, నేతలు వెంకటస్వామి, బాలయ్య, కొండయ్య, శ్రీరాములు,వింజమూరు గ్రామ దళిత సంఘం నేతలు మొగులయ్య, రమేష్ పాల్గొన్నారు.

## అలంపూర్ జోగులాంబను దర్శించుకున్న నాయకులు

**అలంపూర్,ఏప్రిల్ 01 ప్రభాతవార్త :** అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి దేవాలయాన్ని శనివారం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయం ఛైర్మన్ ప్రహ్లాదరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ ఈఓ పురెందర్‌కుమార్ వారికి స్వాగతం పలికి బాల బ్రహ్మేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి జోగులాంబ మాత అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ ఈఓ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# కేసుల సత్వర పరిష్కారానికి న్యాయమూర్తులు చొరవ చూపాలి

◆ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సాంబ శివరావునాయుడు ◆ జిల్లా కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సాంబ శివరావునాయుడుకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టును హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జీ జస్టిస్ సాంబశివరావు నాయుడు శనివారం సందర్శించారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా నియామకమైన తర్వాత మొదటిసారి జిల్లా కోర్టుకు హైకోర్టు న్యాయమూర్తి సాంబ శివరావునాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందన సమర్పించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌లు సాంబ శివరావునాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌ను ప్రారంభించి జిల్లా ప్రధాన కోర్టు హాల్‌లో ఏర్పాటు చేసిన నూతన జిరాక్స్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలను హైకోర్టు న్యాయమూర్తి పరిశీలించి ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయమూర్తులతో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం తదితర అంశాలపై ఆయన సమావేశమయ్యారు. కేసుల సత్వర పరిష్కారానికి న్యాయమూర్తులు చొరవ చూపాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ కే.స్వరూప, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ పుట్ట మౌనిక, కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జీ కుమారస్వామి, అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జీ విజయ్‌కుమార్, కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జీ వెంకటరమణ సుజన్, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.రఘునాథరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.పర్వత్‌రెడ్డి, డీఎస్పీ మోహన్, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ భాస్కర్, నాగర్‌కర్నూల్ సీఐ,ఎస్ఐ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు. అంతకు ముందు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సాంబ శివరావునాయుడును సోమశిల శివాలయం, సంగమేశ్వర ఆలయాల్లో కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి దైవారాధనలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో స్వాగతించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించి శాలువాలతో సన్మానించి ఆశీర్వదించారు.



ప్రధాన న్యాయమూర్తి చాంబర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## పాఠశాలకు సామాజికవేత్త చేయూత



రాములుకు సైకిల్ అందజేస్తున్న అబ్దుల్ జాంగీర్

**దేవరకద్ర,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పనిచేసే పార్ట్‌టైం స్వీపర్ రాములుకు కౌకుంట్లకు చెందిన ప్రముఖ సామాజిక వేత్త షేక్ అబ్దుల్ జాంగీర్ సైకిల్ అందజేశారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా ఆయన పాఠశాలకు ఆయన ఈ చేయూతను అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులు అందరూ కలిసి డబ్బులు ప్రోగుచేసి రాములును తాత్కాలితంగా పనిచేయడానికి పార్ట్‌టైం స్వీపర్‌గా పెట్టుకొనా న్నరు. అయితే రాములుసమస్యను దృష్టిలో పెట్టుకొని అబ్దుల్ జాంగీర్ అయనకు సైకిల్ అందజేశారు. ఈసందర్భంగా అబ్దుల్ జాంగీర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎవరికైన చదువుకోవడానికి ఇబ్బందిగా ఉంటూవారికి కూడ తనవంతు సహకారాన్ని అందజేస్తానన్నారు. జన్మనిచ్చిన తల్లితండ్రులను, విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఎప్పుడు మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు చక్రవర్తిగౌడ్, ఎల్లయ్య, సుశీల, అనురాధ, సాదియా ఫర్హాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చేయూతను అందించిన అబ్దుల్ జాంగీర్‌ను ఉపా ధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## జాతీయ స్థాయిలో ర్యాంకులు

- అభినందించిన పీయూ అధ్యాపక బృందం



విద్యార్థులను అభినందిస్తున్న పీయూ అధ్యాపక బృందం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్1, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలో 5వ సంవత్సరం ఇంటిగ్రేటెడ్ కెమెస్ట్రీ విద్యార్థులు గేట్, ఐఐటీ జామ్ ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటారు. ఆలిండియా ర్యాంకులు సాధించిన ఆర్ శివ కుమార్ (4203), జీ.శ్రావణి (3501), రాజు (4203), వి ప్రేమ్(1848)లను శనివారం యూనివర్సిటీలో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌వోడీ డా.చంద్రకిరణ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గేట్ 2023, జామ్ పరీక్షల్లో అర్హత సాధించడం గొప్పవిషయమన్నారు. దీంతో దేశంలోనే ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూట్‌లలో పీహెచ్‌డీ అడ్మిషన్లు పొందవచ్చన్నారు. తద్వారా మానవాళికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు కనుగొనే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డి, రవికుమార్, ఆయేషా హష్మి, సిద్ధరామగౌడ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన రాచాల



మోహన్ యాదవ్‌ను సన్మానిస్తున్న రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనా మోహన్ కుమార్ యాదవ్ ని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ సన్మానించారు. శనివారం వనపర్తి జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం అనేక సంవత్సరాలుగా మోహన్ యాదవ్ కృషి చేస్తున్నాడని, నేడు ఒక బీసీ బిడ్డ అధ్యక్షుడిగా ఎన్నికవడం సంతోషకరమని, మోహన్ యాదవ్‌కు ఓట్లేసి గెలిపించిన న్యాయవాదులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేసి భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో జర్నలిస్టు ఎస్సీ అనిల్‌కుమార్, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహీందర్ నాయుడు, శేఖర్‌గౌడ్, బాలు పాల్గొన్నారు.

## చిన్ననాటి గురువును సన్మానించిన వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్‌గౌడ్



**వనపర్తి టౌన్,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం గాంధీనగర్ లో విశ్రాంతి ఉపాధ్యాయురాలు తన గురువు భారతమ్మ ను మార్కెట్ కమిటీ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. తన చిన్ననాటి గురువైన భారతమ్మ టీచర్‌ను కలుసుకోవడం చాలా గర్వంగా ఉందని స్వాతంత్ర వచ్చిన తరువాత వనపర్తిలో ఆరోజుల్లో పాలిటెక్నిక్ కళాశాలలో చదివి ఏకైక దళిత మహిళ అని మీ లాంటి గురువుకు విష్యుడనైనందుకు నాకు సంతోషంగా ఉందని అన్నారు. ఆమె బాగోగుల గురించి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆశీర్వాదాలతో మార్కెట్ కమిటీ చైర్మెన్ అయిన నేను ఈ పదవి వల్ల ప్రజలకు, మీ లాంటి గురువులకు సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌బండారు కృష్ణ, గంధంశరవంద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, కొమ్ము వెంకటస్వామిలు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**వనపర్తి టౌన్,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** శ్రీవాసవి సేవాసమితి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలుగువాడ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు శ్రీవా సవి సేవాసమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి సహకారంతో పంపి ణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్ హాజరై ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కరోనా కాలంలో నిత్యవసర సరుకులు, ఆనందయ్య మందులు, మాస్కులు, శానిటైజర్ పాఠశాలకు ఫ్యాన్లు, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వారికి ఆర్థికసహాయాలు చేస్తున్నారని పూరి సురేష్ శెట్టికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎవరికి ఏది కావాలన్నా సలహా సూచనల మేరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నందుకు సురేష్ శెట్టికి అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యా యురాలు అనురాధ, ఈపూరి లావణ్య, సోషల్ వర్కర్ శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల పాఠశాలను తనఖీచేసిన డీఈఓ

**దేవరకద్ర,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం డీఈఓ యాదయ్య ఆకస్మికంగా తనఖీచేశారు. అలాగే పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని కూడ డీఈఓ పరిశీలించారు. ఏర్పాట్ల పై ఉపాధ్యాయులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన డీఈఓను ఉపాధ్యాయులు ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌హఖ్. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కుట్ర పూరితంగానే రాహుల్ గాంధీపై అనర్హతవేటు

◆ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి

**అమరచింత,ఏప్రిల్1 ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోదీ చిరకాల మిత్రుడు ఆదాని షెల్ కంపెనీలలో వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో తెలపాలని పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ప్రశ్నించడం వల్లనే మోదీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనర్హతవేటు వేసిందని వనపరినత జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వేముల ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అమరచింత పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ లోక్ సభలో ఆదానీ, ప్రధాని మధ్య ఉన్న సంబంధాన్ని ప్రశ్నిస్తూ ప్రసంగిచడం వల్లనే రాహుల్ గాంధీ పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ మోదీ ప్రభుత్వం అనర్హత వేటు వేసిందని అన్నారు. అప్పిల్ కోసం హై కోర్టుకు వెళ్లేందుకు నెల రోజులు కోర్టు గడువు ఇచ్చిన ఆగమేఘాల మీద రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడమే కాకుండా, ఇంటిని ఖాళీ చేయాలని నోటీసులు పంపడం మోదీ ప్రభుత్వ వికృత చేష్టలకు నిదర్శనమని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్న రాహుల్ గాంధీకి ప్రజల్లో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక ఈ విధమైన చర్యలకు పాల్పడ్డారని అన్నారు. 2019లో కర్ణాటకలోని కోలార్ జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ దొంగలను దొంగ అని ప్రసంగించారు. అందులో తప్పేముందో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా విడతల వారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే ప్రజలతో కలిసిపెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కురుమన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడుశ్యామ్, బీసీ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పోతుశ్రీధర్, విజయ్, జగన్మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, శివ, శ్రీకాంత్. బద్యానాయక్, కృష్ణనాయక్, పాండునాయక్. లింగనాయక్, భగవంతు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో పోషణపక్వాడ కార్యక్రమం



**వీపనగండ్ల,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పోషణపక్వాడ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందం సభ్యులందరికి రక్త పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. తదనంతరం వారికి పౌష్టికాహారం ఆరోగ్య సేవల పట్ల అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా డా.వంశీకృష్ణ మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారాన్ని, చిరుధాన్యాలను అధిక మొత్తంలో తీసుకున్న వారు ఆరోగ్యంగా ఉంటారని, అదే విధంగా సరిపోయిన రక్తం కూడా శరీరానికి ఉంటుందని, ఈ సందర్భంగా తెలిపారు. రక్తహీనత గురించి ఉమ్మడి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లోనిప్రజలకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సిబ్బంది, స్వయం సహాయక బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు గురై గాయపడిన వారికి మానసిక ధైర్యం కల్పించి ప్రథమ చికిత్స అందించాలి



ప్రమాదాలకు గురైన వారికి ప్రథమ చికిత్స అందించకుండా ఫొటోలు తీసుకోవడం చాలా బాధకరం: జిల్లా ఏఎస్పీ షాకీర్ హుస్సేన్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఈఎమ్ఆర్ఐ ఆధ్వర్యంలో యాక్సిడెంట్ జరిగినప్పుడు మనం చేయాల్సిన ప్రథమ చికిత్సపై వాహనాల డ్రైవర్లకు, టౌన్ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఎస్పీ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తే ఆ కుటుంబంలో తీరని వేదన మిగలడంతో పాటు కుటుంబ పెద్దను కోల్పోయినఆకుటుంబాలు వీధిన పడతాయని అన్నారు. వీటిని నియంత్రించేందుకు ఎప్పటికప్పుడు జిల్లాలోని ప్రమాదకర రహదారులను, డేంజర్ స్పాట్లను గుర్తించడంతో పాటు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే రహదారుల్లో నివారణ కోసం రక్షణ చర్యలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రమాదాలకు గురైన వెంటనే గాయపడ్డ వారికి మానసిక ధైర్యం కల్పించడం కోసం మనం సపోర్ట్‌గా ఉంటూ ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ కు సమాచారం అందించాలని అన్నారు. రోడ్డు సేఫ్టీ వింగ్ డీఎస్పీచంద్రబాను మాట్లాడుతూ యాక్సిడెంట్ జరిగిన సమయంలో జదరు వ్యక్తికి మనం ఇచ్చే మనోధైర్యం ముఖ్యమని అలా కాకుండా చాలా మంది యాక్సిడెంట్ జరిగిన వారికి ప్రథమ చికిత్స అందించకుండా ఫోటోలు తీసుకోవడం చాలా బాధకరమైన విషయమని అన్నారు. ఈఎమ్ఆర్ఐ హెల్త్ సర్వీస్ నుండి వచ్చిన డా.సతీష్ యాక్సిడెంట్ జరిగిన సమయంలో ఎలాంటి చికిత్స అందించి క్షతగాత్రులను కాపాడాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నాగశేఖర్ రెడ్డి, పెద్దమందడి ఎస్సై హరిప్రసాద్, కొత్తకోట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రమాదాలు జరిగిన వెంటనే చేయాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

## అంగన్వాడీ సెంటర్‌లో శ్రీమంతం



**వీపనగండ్ల,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్స్ లో పోషణ్ అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ సీడీపీఓ లక్ష్మమ్మ, కార్యక్రమంలో పాల్గొంటూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండడానికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలుగల ఆహారాన్ని సరైన సమయంలో తీసుకోని గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సువర్ణ, సుగుణ భాయ్. కమలమ్మ, ఎల్లమ్మ, మహేశ్వరి, ఆయాలు, గర్భిణీలు, పాల్గొన్నారు.

## ఐటీసీ ఎల్‌టీడీ అనుబంధ సంస్థతో ఒప్పందం



కంపెనీ ప్రతినిధులతో ఒప్పంద పత్రం అందుకుంటున్న కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

**కల్వకుర్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కల్వకుర్తి పట్టణ పరిధిలో ప్రతి రోజు సేకరిస్తున్న చెత్త నుంచి తడి, పొడి చెత్తలను వేరు చేసి ప్రాసెసింగ్ చేసేందుకు ఐటీసీ ఎల్‌టీడీ అనుబంధ సంస్థ అయిన ఎర్త్‌బాక్స్ ఎన్వీరో ప్రైవేట్ లిమిటెడ్‌తో శనివారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం సేకరించిన చెత్తను ప్రాసెసింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, కంపెనీ ప్రతి నిధులు తదితరులు ఉన్నారు.

# 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటాలి

500 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేసిన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో ఈనెల 03వ తేదీ నుండి 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి వనపర్తి జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని జగత్పల్లి, మనిగిళ్ల, పెద్దమందడి, మోజర్ల మద్దిగట్ల, జంగమాయిపల్లి బలిజపల్లి, వెల్టూరు, కస్తూర్బా పాఠశాల, బాలికల, బాలుర గురుకుల పాఠశాలలకు చెందిన 500మంది విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పరీక్షల పట్లభయం తొలగించి పలుసూచనలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్ ఆర్ యువసేన నాయకులు కుమ్మరి రాఘవేందర్, టైలర్ రవి, చిలకటోనిపల్లి డీలర్ శ్రీనివాసులు, ఆయా గ్రామాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జగత్పల్లిలో విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేస్తున్న టీఎమ్ ఆర్ యువసేన నాయకులు

## సీనియర్ మేటీలను ఫీల్డ్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలి

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** గద్వాల మండలంలో కొత్త, పాత గ్రామ పంచాయతీలో 2019 నుండి నేటివరకు పని చేస్తున్న సీనియర్ మేట్లను ఎఫ్ఎలుగా పదోన్నతులు కల్పించాలని కోరుతూ ఎంపిడిఓ రవిందర్‌కి ఎంపిఓ చెన్నైకి ఏపిఓ శివజ్యోతికి వినతి పత్రం అందజేశారు. అధ్యక్షులు తిరుమలేష్, ఉపాధ్యక్షులు సురేష్, కార్యదర్శి రాము, ప్రధాన కార్యదర్శి రామన్న, ఇతర సీనియర్ మేట్లు గోపాల్, సూర్యప్రకాష్, మల్లికార్జున్‌లు కలిసి అందజేశారు.

# తండాల బలోపేతానికి ఐక్యత ఫౌండేషన్ కృషి

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** తండాల బలోపేతానికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని విధాల కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం ఎల్లికట్ట తాండ, వెంకటాపూర్ తండాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిశనివారం పర్యటించారు. గిరిజనులు రాఘవేందర్‌రెడ్డికి డప్పు వాయిద్యాలతో, గిరిజన నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఎల్లికట్టతాండ, వెంకటాపూర్ తండావాసుల కోరిక మేరకు వెంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి, ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువకులకు క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్ అందిస్తానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వెంకటాపూర్ తాండ సర్పంచ్ రమేష్‌నాయక్, కుర్మిద్ద ఎంపీటీసీ సభ్యులు శంకర్‌నాయక్, వార్డు సభ్యులు నంద్యానాయక్, మాజీ వార్డు సభ్యులు లాఖ్యా, తండా పెద్దలు దేశ్యా, శంకర్‌నాయక్, పత్యానాయక్, శ్రీనునాయక్, లక్ష్మణ్‌నాయక్, శేర్యానాయక్, తాండ వాసులు తదితరులు ఉన్నారు.



తండా వాసులతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## ట్రాక్టర్ యజమానులకు ట్రాఫిక్‌పై అవగాహన

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** మరికల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ధన్వాడ టౌన్‌లో ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై శనివారం ఉదయం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని తక్షణమే నంబర్ ప్లేట్లు వేసుకోవాలని తెలిపారు. చాలా వాహనాలకు నంబర్ లేకుండా కనిపిస్తున్నాయని నంబర్ ప్లేట్లు లేని ఎడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. ట్రాక్టర్ డ్రైవర్లు తప్పకుండా ఆర్‌సి, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ మొదలైన పత్రాలు కలిగి ఉండాలని, మైనర్లకు ట్రాక్టర్లను ఇవ్వరాదని తెలిపారు. ట్రాక్టర్లను డ్రైవింగ్ చేసే సమయంలో రాష్‌గా నడపరాదని తెలిపారు. ట్రాక్టర్లతో వ్యవసాయం చేసేవారు రహదారిపైన (కేజ్‌వీల్స్) ఇనుప చక్రాలతో ట్రాక్టర్లను నడపరాదని వాటివల్ల రహదారి దెబ్బతినడం జరుగుతుంది. అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాక్టర్లతో ఇసుక, మొరంరవాణా చేసేవారు ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలని లేనిఎడల వారిపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ ఎస్సై రమేష్, ధన్వాడకు చెందిన ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తే కఠిన చర్యలు తప్పవు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్

**అమరచింత,ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకే ద్రోహం చేసేనత కఠిన చర్యలు తప్పవని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ కార్యకర్తలను, నాయకులు హెచ్చరించారు. శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండలంలో నూతన కాంగ్రెస్ కమిటీలు వేశామని, కొందరు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు డా.జి.చిన్నరెడ్డి అనుమతితో కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేశామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. అలాగే ఈనెల 2న ఆత్మకూర్ మండలం రేచింతల గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ కు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరవుతారని కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కె.జిమహిందర్ రెడ్డి, అరుణ్ కుమార్, పి.విష్ణు, శ్యామ్, ప్రకాశం, పోతు శ్రీధర్, కృష్ణ నాయక్, హనుమంతు నాయక్, ఎస్.విజయ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఆయూబ్‌ఖాన్

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** మార్చి నెల 15వ తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ఏప్రిల్ 1తో ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయించిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను శనివారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదానం మహాదానం

**మల్దకల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** అన్నదానం మహాదానమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆదిశిలా క్షేత్రం మల్దకల్ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో తాటికుంట గ్రామానికి చెందిన పల్లా తిమ్మయ్యశెట్టి అన్నదాన కార్యక్రమం ప్రతి శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుండగా శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాదయాత్రతో వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం వడ్డించి పెట్టడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్య చంద్రారెడ్డి, సర్పంచ్ యాకోబు, ఎంపిపి రాజారెడ్డి, వెంకటన్న, నరేందర్, నాయకిమధు, అజయ్, పరశురాముడు, నర్సింహులు, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

## ముగిసిన బీచుపల్లి కోదండ రామాలయ బ్రహ్మోత్సవాలు

**ఇటిక్యాల, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్య క్షేత్రంలో గల కోదండ రామాలయంలో శ్రీరామనవమి పండగ సందర్భంగా ఈనెల 27 నుండి నిర్వహించిన బ్రహ్మోత్సవాలు నేటితో ముగియనున్నట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు. శనివారం చివరి రోజు ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యపూజలు, నిత్యహోమం, కృష్ణానదిలో చక్ర స్నానం, శాంతిహోమం, మహాపూర్ణాహుతి, మహాకుంభ ప్రోక్షణ, శాత్తుమొరై, నీరాజనం, తీర్థ ప్రసాద గోష్టి వంటి పూజలు నిర్వహించినట్లు స్వామివారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో శ్రీసుదర్శన్ నారాయణన్‌స్వామి వారి బృందం అలాగే కోదండ రామాలయ అర్చక బృందం దూరంలో 6 రోజులపాటు బ్రహ్మోత్సవాలునిర్వహించినట్లు ఆలయకమిటి పెద్దలుసీతారాంరెడ్డి, కుటుంబసభ్యులు పాల్గొన్నట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు.

## మర్యాదపూర్వకంగా అలంపూర్ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**అలంపూర్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహంను మానవపాడు మండలం ముస్లిం మైనార్టీ నాయకులు కలిశారు. మండల కేంద్రంలో ఉన్న మసీదులో ప్రార్థనలు చేసుకోవడానికి సిసి బెడ్ నిర్మాణం చేయాలని దాదాపు 20 లక్షలు అవుతుందని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఖచ్చితంగా నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను మైనార్టీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాజీ సర్పంచ్ గొల్ల వెంకటేష్, రాముడు, పప్పీ, మహ్మద్ ప్రెసిడెంట్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట తైబజార్ వేలం

**కొత్తకోట, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** కొత్తకోట తైబజార్ రూ.20లక్షల52322 వేలం పాటపాడి పి.శ్రీనివాసులు సాగర్ అనే వేలం పాడి దక్కించుకున్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించగా 8మంది వేలం పాటలో పాల్గొన్నారు. అందుకు నాగలక్ష్మి రూ.20లక్షల51వేలు పాడగా రూ.20లక్షల52,322 వేలం పాట పాడి ఆయన దక్కించుకున్నారు. గత ఏడాది రూ.20లక్షల40వేలు రాగా ఈ ఏడాది అదనంగా రూ.లక్ష ఎక్కువ పాడి దక్కించుకున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**కొత్తకోట, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎంపీపీ గుంతమౌనిక భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నిధుల నుండి రూ.4లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈపనులు వేగవంతం చేపట్టి నాణ్యవంతంగానిర్మించాలని గుత్తేదారుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధం రాణి, ఏఈ షబ్బీర్, బీఆర్ఎస్ నాయకులు కోటేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణకుమార్, జెఎంమిసేక్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**దేవరకద్ర, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్ సూచించారు. దేవరకద్రలోని రైతు వేదికలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్నారులతో పాటు బాలింతలకు, గర్భిణులకు కూడ నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆమెసూచించారు. అలాగే చిరుధాన్యాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకుదర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. లలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘంఅధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కోటిమందికి కంటి వెలుగుద్వారా పరీక్షలు విజయవంతం

**మక్తల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :** జనవరి నెలలో జనవరి 18న ప్రారంభమైన కంటివెలుగు ప్రోగ్రాం నేటివరకు మొదటి విడత పూర్తయిన తర్వాత రెండవ విడత కూడా విజయవంతంగా ముందుకు సాగుతుందని టిఆర్ఎస్ అధికార ప్రతినిధి రామ్‌లింగం అన్నారు. శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల మంది మహిళలకు నేటి వరకు పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని వారన్నారు. 68 లక్షల మందికిపైగా ఉన్న వారందరికి ఎలాంటి కంటి సమస్యలు ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా సేవలందిస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ ఈ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషకరమని రాబోయే ఎన్నికల్లో కూడా ఈ నియోజకవర్గ ప్రియతమ నేత చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్ యాదవ్, నేతాజీ రెడ్డి ఉన్నారు.

# హిందుత్వం ఎజెండాలో మనువాదం అమలు..

**● సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జాన్‌వెస్లీ**



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయు జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో సీపీఎం రాష్ట్ర కారదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా 95% ఉన్న ప్రజలకు మేలు చేయకుండా, 5% ఉన్న సంపన్నులకు దేశ సంపదను అప్పనంగా దోచిపెడుతుందని అన్నారు. కొద్దిమంది చేతుల్లో మాత్రమే దేశ సంపదంత పోగవుతుందని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల దేశంలో అర్ధా చావులు నెలకొంటున్నాయని ప్రజలకు అవసరమైన సంక్షేమ మౌలి సదుపాయాల కల్పనలో దెబ్బతింటాయని అన్నారు. దేశ సంపద పెరగాలంటే సంక్షేమం ప్రజలందరికి అందాలని సంపద పెరగాలని ఆయన సూచించారు. భారతదేశంలో 50%మంది రక్తహీనత తో బాధపడుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 30కోట్ల మంది నిరు పేదలుగా మారాని, గ్యాస్, పెట్రోల్, డీజీల్, ఆయిల్, పప్పు దినుసులు, నిత్యవసర వస్తువులపై జీఎస్టీ విధిస్తూ విపరీతమైనధరలు పెంచారని విమర్శించారు, కానీ సామాన్యులకు ఆదాయం పెంచే ఉపాధి అవకాశాలు కల్పించే మార్గాలు చూపలేదని అన్నారు. దేశ బడ్జెట్ ను పెట్టుబడి దారులకు అనుకూలంగా రూపొందించారని అన్నారు. చట్టాలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైతే పోరాటాలు చేసే కార్మికులపై నిర్భంధాలు విధించేందుకు వారిని అణచివేసేందుకు ప్రభుత్వం ఉన్న చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు. దీని వల్ల భవిష్యత్తులో కార్మికులకు, ఉపాధి కోసం పోరాటాలు చేసే హక్కును ప్రభుత్వం హరించిందని అన్నారు. సామాజిక అంతరాలను పెంచుతూ ప్రభుత్వం కులాల విభజనతో ఐక్యతను దెబ్బతీస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.1లక్ష19 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఆ మేరకు నిధులు కేటాయించ లేదని అన్నారు. ప్రచార కమిటీ సిఫార్సులు అమలు చేయలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్లు అమలు కాలేదని అన్నారు. దేశంలో ఉద్యమాల అణచివేత కోసం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తుందని అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు, ఒకే భాష ఒకే పార్టీ ఒకటే చట్టం ఉండాలనే నినాదంతో ముందుకు సాగుతున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని అన్నారు. రాజ్యాంగానికి భిన్నంగా వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. హిందుత్వం ఎజెండానే అజెండాగాని అమలు చేసే ప్రయత్నాలు ముమ్మరంగా ఉన్నాయని అన్నారు. రాజ్యాంగం కోసం పాటు పడాల్సిన వ్యవస్థను, రాసిన రాజ్యాంగం అంటూ అశాస్త్రీయమంటూ మనువాద సిద్దాంతాన్ని అమలు చేయ వస్తుందని అన్నారు. విద్యారంగాన్ని ఇప్పటికే బ్రష్టు పట్టించారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను, ప్రైవేటీకరణం చేస్తున్నారని, రైల్వే ఎయిర్లైన్స్, ఎల్ఐసీ స్టీల్ ప్లాంట్ లో ప్రైవేటీకరణ చేసిందని అన్నారు. ప్రభుత్వ రంగం అనేది లేకపోతే భవిష్యత్తులో వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఉండబోవని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రివర్గం బీజేపీ ప్రభుత్వం చేయని ప్రయత్నాలు లేవని అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు, ఈడీ, సీబీఐ సంస్థలను పురి కొలుపుతూ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పాలని చూస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ వ్యతిరేకంగా పోరాటం చేసే శక్తులను పార్టీలను ప్రజా సంఘాలను కలుపుకొని బీజేపీ ఓటమిని లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎం.రాజు, దేవేందర్, వేణుగోపాల్, బాల్యనాయక్, రమేష్, ఎస్,రాజు, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం బీజేపీ కృషి

**- మహారాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్విని**


హన్వాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సాహితీరెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** బీజేపీ దేశంలోని మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం పని చేస్తుందని మహారాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్విని అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉచితంగా ఉజ్వల గ్యాస్ సిలిండర్లు, సుకన్య సమృద్ధియోజన, బేటీ బచావో బేటీ పడావో గర్భిణులకు ప్రసవం సమయంలో రూ.6వేల నగదు లాంటి అనే క సంక్షేమ పథకాలుతీసుకొచ్చారని గుర్తుచేశారు. దేశంలో ముస్లిం మైనార్టీలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న త్రిపుల్ తలాక్ చట్టాన్ని నిషేధించడంతో వారికి విముక్తి కలిగిందన్నారు. మహారాష్ట్రలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీసు సహకారంతో మహిళలకు బడ్జెట్‌లో 50 శాతం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. దేశమంతట కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకించి కేటాయించిన పథకాలతో సెల్ఫీ ఫొటో కార్యక్రమం జరుగుతుందని, కోటి సెల్ఫీ ఫొటోలే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం అప్పయిపల్లి, హన్వాడ మండలంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మజారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడ క ృష్ణవర్ధన్‌రెడ్డి, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ సాహితీరెడ్డి, జిల్లా కార్యదర్శి నిరంజనమ్మ, సరోజ, విజయలక్ష్మి, యాదమ్మ, బాలీశ్వరమ్మ, సబిత పాల్గొన్నారు.

# బిజెపి నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం!

**రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం సిగ్గుచేటు: టౌన్ పార్టీ అధ్యక్షులు బోయ రవికుమార్**


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్, ఏప్రిల్1 ప్రభాతవార్త:** పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఏఐసిసి అగ్రనాయకులు రాహుల్‌గాంధి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా మక్తల్ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఎ. రవికుమార్ టౌన్ అధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. నర్సింలు మాట్లాడారు. వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం ప్రపంచ కార్పోరేట్ చరిత్రలో అతిపెద్ద ఆదాని స్కాంపై విచారణకు మోడీ ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని అన్నారు. ఆదాని అవినీతిపై ప్రధానిని నిలదీసినందుకే రాహుల్‌గాంధిపై అనర్హత వేటు వేసిన మోడీ ప్రభుత్వం రాహుల్‌గాంధిని పప్పు అన్నారు. ఇప్పుడు రాహుల్‌గాంధిని చూస్తే భయపడిపోతున్నారని, రాహుల్ గాంధి ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా అంటూ విలేఖరుల సమావేశంలో బిజెపి నాయకులను సూటిగా ప్రశ్నించారు. కార్యక్రమంలో మీడియాసెల్ మహ్మద్ నృద్దిన్, గొల్లపల్లి నారాయణ (ఎస్సీ సెల్ జిల్లా నాయకులు) బోయ వెంకటేష్, సాయి ఫైనాన్స్ శ్రీను, జి.రవికుమార్(యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు) కల్లూరి గోవర్ధన్ (యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు) బోయ నరసింహ, బహదూర్, చెన్నయ్యగౌడ్, ఓబులేష్ నాయకులు పాల్గొన్నారు.

# ఆంగ్ల భాష ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి


విద్యార్థుల పఠనాశక్తిని పరిశీలిస్తున్న మానిటరింగ్ ఆఫీసర్

**ఉట్కూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండలంలోని ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా నాగిరెడ్డిపల్లి పాఠశాలలో ఆకస్మికంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పరిక్షించారు. పాఠశాల స్థాయిలో నెలవారిగా ఎఫ్ఎల్ఎన్ పరీక్షా పత్రాలను పరిశీలించారు. విద్యార్థుల్లో తెలుగులో కేవలం చదవడం ప్రమాణంపై మాత్రమే కాక ధారాళంగా చదవడం, చదివింది అర్థం చేసుకుని చెప్పడం, సొంతంగా 5వాక్యాలున్న పేర రాసేలా ప్రమాణాలు పెంపొందించాలన్నారు. హెడ్మాస్టర్‌కు విద్యార్థుల హాజరు శాతం పెరుగుటకు తగు సూచనలు, విద్యార్థుల్లో ఆంగ్ల భాషా ప్రమా ణాలు పెంపొందాలని సూచించారు. గణితంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎఎంఓ మాట్లాడుతూ 3వ తరగతి విద్యార్థి ఒక నిమిషంలో 30 పదాలు, 4వ తరగతి విద్యార్థి 40 పదాలు ఉన్న పేరను కానీ కథను గాని, 5వ విద్యార్థి 50 పదాలు చదవాలన్నారు. అప్పుడే ఆ ప్రమాణం స్థాయిని చేరుకున్నట్లు అన్నారు. ఈ సమీక్షలో హెడ్ మాస్టర్ సురేష్, మండల ఆర్‌పి శ్రీకాంత్, అలోచత్, ఎన్‌జిఓ జిల్లా కో ఆర్డినేటర్ అంజాద్‌లు పాల్గొన్నారు. అంతకు ముందు చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో 7వతరగతి విద్యార్థులను తెలుగుపాఠం చదివించారు. ఇంకనూ 15 మందికి అక్షరాల స్థాయిలో ఉన్నారని, వెంటనే సి గ్రేడ్ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని వారికి ప్రత్యేక రీడింగ్ తరగతులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన సందర్భంలో విద్యార్థులు ముక్తంకంఠంతో మార్కుల కోసం కాకుండా మార్పుకోసం చదువుతున్నామని చెప్పి ఆకట్టుకున్నారు. అనంతరం వారికి పదవ తరగతి తరువ గత కెరీర్ ఆప్షన్‌ల గురించి ఉత్సాహాన్ని కలిగిస్తూ, రాబోయే పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వదనంతో, జంకు లేకుండా రాయాలన్నారు. అక్కడే 3 తరగతి గదుల్లో చేయనున్న 75 అంగుళాల శ్యాసాంగ్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (డిజిటల్ బోర్డు)లను అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ పరిశీలించారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం సంబరాలు


బాలామృతం, గుడ్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** గ్రామీణ ఆరోగ్య పోషణ దినం పోషణపక్షం సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ 3వ సెంటర్ లో శనివారం అన్నప్రాసరన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ ప్రసన్న కుమారి, గ్రామ సర్పంచ్ వినీలరాణి కురుమయ్య, మహిళా సమైక్య అధ్యక్షురాలు అనురాధ, ఆశ వర్కర్ భాగ్యలక్ష్మి, బాలింతలు, గర్భవతులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సర్పంచ్ వినీలరాని కురుమయ్య గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అలాగే శ్రావణి భాస్కర్‌ల కుమారుడు సూర్యకుమార్, గాయిత్రి ఆనంద్ కూతురు అద్వి, కళావతి మహేష్ కూతురు విజిత లకు అన్నప్రాసరన కార్యక్రమం చేయించడం జరిగింది. పోషణపక్షం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. 7నెలల నుండి 3సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. పిల్లల ఎత్తులు, బరు వులు అంగన్వాడీ టీచర్ మంజులరాణి తీసి పిల్లల తల్లిదండ్రులకు పిల్లల స్థితిని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్సై



**వీపనగండ్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం మండల కేంద్రంలో ఎస్సై రామన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఆరోగ్యవంతంగా ఉండడానికి క్రీడలు ఎంతో మేలు చేస్తాయని అందుకే యువతీ, యువకులు క్రీడలు వారికి చాలా ముఖ్యమని, ఉదయం వ్యాయామం చేయాలని అప్పుడే అందరు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా అందరికి గుండె నొప్పి వంటి వ్యాధులు రావడం మనం చూస్తూనే ఉన్నామని అందుకే ఆరోగ్యవంతంగా ఉండడానికి గుండెసంబందిత వ్యాధులు రాకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు ఎంతో కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని అప్పుడే అందరు ఆరోగ్యవంతంగా ఉండగలుగుతారని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు, క్రికెట్ నిర్వాహకులకు ఈ క్రికెట్ టోర్నమెంట్ ను క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని వారు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఎంపీటీసీ బాస్కర్ రెడ్డి, తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటిసి ఖగునాథ్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపి


మాజీ జడ్పీటిసి ఖగునాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారులతో మాట్లాడుతున్న మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి

**ఇటిక్యాల, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** ఈనెల 23వ తేదీన గుండెపోటుతో కన్నుమూసిన సీనియర్ రాజకీయ నాయకుడు ఇటిక్యాల మాజీ జడ్పీటిసి ఖగునాథ్‌రెడ్డి కుటుంబాన్ని శనివారం మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామానికి మహబూబ్‌నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎపి జితెందర్‌రెడ్డి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఖగునాథ్‌రెడ్డి కుమారులు షేక్‌పల్లి సర్పంచ్ రవిందర్‌రెడ్డి, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డిని ఎలా జరిగింది అని అడిగి తెలుసుకుని, ఖగునాథ్‌రెడ్డితో తనకున్న రాజకీయ సాన్నిహిత్యాన్ని వారితో పంచుకున్నారు. అలాగే వారికి మనోధైర్యాన్ని కల్పించి నాన్న లేరని బాధపడవద్దని, మీకు మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరివెంట బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, సంగాల అయ్యపురెడ్డి, బిజెపి నాయకులు కెకె రెడ్డి, జగదీశ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి బలవన్మరణం

**● పేదరికంలో ఉన్న తల్లిదండ్రులకు మేఘారెడ్డి ఆర్థిక సహాయం**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 11వ వార్డుకు చెందిన మండ్ల బాలపీరు గత 5రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని పేదరికంలో ఉన్న మృతుడు బాలపీరు తండ్రి మండ్ల బాలస్వామి కి తూడి మేఘారెడ్డి పంపిన రూ.6వేల ఆర్థిక సహాయాన్ని టీఎమ్ఆర్ యువసేన నాయకులు నందిపేట తిరుపతయ్య మృతుని తల్లిదండ్రులకు అందజేశారు. వృద్దుల పేదరికం గురించి మేగారెడ్డికి తెలుపగా వెంటనే స్పందించిన ఎంపీపీ రూ.6వేలను పంపడం జరిగిందని అట్టి డబ్బులుమండ్ల బాలస్వామికి ఇచ్చినట్లువారు పేర్కొన్నారు. తిరుపతయ్యతోపాటువనపర్తి సింగిల్‌విండో డైరెక్టర్ ఆవుల నాగన్న యాదవ్ ఉన్నారు.

## ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.1లక్ష అందజేత

**వెల్దండ, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పోచమ్మగడ్డతాండ పరిధిలోని దుబ్బతాండ వద్ద నిర్మిస్తున్న ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.2 లక్షలు ఇస్తానని ఇచ్చిన మాట ప్రకారం 2వ విడతలో శనివారం రూ.1లక్ష చెక్కును తండా వాసులకు చైర్మన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యంగా ఉండి అభివృద్ధి సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతులనాయక్, ఉప సర్పంచ్ వెంకట్రామ్, నాయకులు గోపాల్, శ్రీను, సేవ్య తదితరులు ఉన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖర్జూర పండ్ల పంపిణీ

**వెల్దండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** వెల్దండ మండలం కొట్ర గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేసే ముస్లిం సోదరుల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన ఖర్జూర పండ్లను ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం సందర్భంగా ప్రతి రోజు తెల్లవారుజాము నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్షల్లో ఉంటారని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ వంతుగా ఖర్జూర పండ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు

**వీపనగండ్ల, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్‌లో ఆరోగ్యవంతంగా పెరిగిన పలువురు పసి పిల్లలకు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వయసుకు తగ్గ బరువులు, ఎత్తు ఉండి, ప్రాథమిక విద్య పట్ల శ్రద్ధ వహించి ఆటపాటల్లో ముందజలో ఉండి వ్యాధి నిరోధక టీకాలను వేయించుకున్న పసి పిల్లలను ఆరోగ్యకరమైన బాల బాలికలుగా గుర్తించి వారిని ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో అంగన్వాడీ టీచర్లు సుగుణ భాయ్, సువర్ణ, కమల స్థానిక ఎంపీడీఓ కతలప్ప, మండల పంచాయితీ అధికారి బద్రినాథ్, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు ప్రోత్సహాక బహుమతులు అందజేశారు. ఆరోగ్యకరమైన పిల్లలకు బహుమతులు అందజేయడం శుభపరిణామం అని ఈ ప్రోత్సాహక కార్యక్రమాల వల్ల మిగతా తల్లిదండ్రుల్లో కూడా ప్రేరణ కలిగి చిన్నారుల పోషణ విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మి నారాయణ, పులువురు చిన్నారులు పాల్గొన్నారు.


చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న దృశ్యం